మలక్‌పేట ఎంఐఎం అభ్యర్థి బలాల

సైదాబాద్, నవంబర్ 3 : ఆల్ ఇండియా మజ్లిస్ – ఇ – ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐ ఎంఐఎం) మలక్‌పేట నియోజక వర్గం అభ్యర్థిగా అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలకు టికెట్ కేటాయించారు. శుక్రవారం దారుసలాంలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ ఎంఐఎం అభ్యర్థుల వివరాలను వెల్లడించారు. మరోసారి మలక్‌పేట ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్‌ను కేటాయించటంతో ఎంఐఎం శ్రేణులు పటాకులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు జరుపుకున్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి హ్యాట్రిక్ సాధించిన అహ్మద్ బలాల నాలుగోసారి మలక్‌పేట నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా అహ్మద్ బలాల మాట్లాడుతూ.. 15 ఏండ్లుగా చేసిన అభివృద్ధి పనులే తనను గెలిపిస్తాయన్నారు. నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికే పట్టం కడుతారన్నారు.

యాకుత్‌పుర ఎంఐఎం

అభ్యర్థి జాఫర్ హుస్సేన్

సైదాబాద్, నవంబర్ 3 : దారుసలాంలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ శుక్రవారం యాకుత్‌పుర ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా జాఫర్ హుస్సేన్‌ను ఎంపిక చేసి టికెట్ కేటాయించారు. ప్రస్తుత ఎమ్మెల్యే సయ్యద్ పాషాఖాద్రీ అనారోగ్య కారణాలతో పోటీ నుంచి తప్పుకొవటంతో జాఫర్ హుస్సేన్‌కు కేటాయించారు. గతంలో సీతారాంబాగ్ కార్పొరేటర్‌గా విజయం సాధించి డిప్యూటీ మేయర్‌గా పనిచేయటంతోపాటు రెండుసార్లు నాంపల్లి ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉండటంతో మొదటిసారి యాకుత్‌పుర నియోజకవర్గం నుంచి రంగంలోకి దిగారు.

కాంగ్రెస్ అభ్యర్థిపై ఎంఐఎం కార్పొరేటర్ దాడి

మాదన్నపేట, నవంబర్ 3 : కాంగ్రెస్ అభ్యర్థి షేక్‌అక్బర్‌పై ఎంఐఎం కార్పొరేటర్ దాడి చేశారని మాదన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి కథనం ప్రకారం.. శుక్రవారం ఛావుని డివిజన్‌లోని మసీద్ వద్ద నమాజుకు వెళ్లి అనంతరం అక్కడ ఉన్న వారితో మాట్లాడుతుండగా కార్పొరేటర్ (ఎంఐఎం) మహ్మద్ అబ్దుల్ సలామ్ షాహెద్, మరికొంత మంది అక్కడికి వచ్చి తనపై అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడి చేశారన్నారు. దాడి చేసిన వారిలో కార్పొరేటర్‌తోపాటు యాబ, అమ్జద్, అజ్జు, ఆసిఫ్, లాల, మన్సూర్, వాజీఉద్దిన్ ఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

సదర్ బ్రోచర్ ఆవిష్కరణ

సదర్ ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మైల్‌కోల్ మహేందర్ యాదవ్

సైదాబాద్, నవంబర్ 3 : సదన్ ఆహ్వాన పత్రికను శుక్రవారం సైదాబాద్ శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో సైదాబాద్ యాదవ సంఘం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. 13 న సోమవారం సైదాబాద్ సాయి నర్సింగ్ హోం ఎదురుగా జరిగే సమ్మేళనానికి మంత్రులు శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు, రాజకీయ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొంటారని యాదవ సంఘం కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆఖిల భారత యాదవ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మైల్‌కోల్ మహేందర్ యాదవ్, మలక్‌పేట, యాకుత్‌పుర నియోజకవర్గాల కన్వీనర్లు నేతుల శ్రీశైలం యాదవ్, బత్తుల మహేందర్ యాదవ్, గడ్డం కృష్ణయాదవ్, గ్రేటర్ జనరల్ సెక్రటరీ మన్నె మాణిక్ యాదవ్ పాల్గొన్నారు.

కాలనీవాసులకు అండగా ఉంటా..

సైదాబాద్, నవంబర్ 3 : కాలనీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోని పనిచేశామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎల్‌సీహెచ్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో గురువారం రాత్రి నిర్వహించిన కాలనీ వాసుల ఆత్మీయ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలు, బస్తీలను అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పెట్టుకొని నిధులు కేటాయించి అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్లు , మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఎన్నికల ఓటింగ్‌లో కాలనీవాసులందరూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి సూర్యం, చెప్పల వెంకటేశం, కిరణ్, ముజీబ్ పాల్గొన్నారు.

ఎలోసీహెచ్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో మాట్లాడుతున్న మలక్‌పేట ఎమ్మెల్యే బలాల

అభివృద్ధి చేశాం.. మళ్లీ గెలిపించండి

మలక్‌పేట నియోజకవర్గం పరిధిలో 15 ఏండ్లలో అభివృద్ధి పనులు చేపట్టామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. శుక్రవారం ఛావునీ డివిజన్‌లోని మెరాజ్ హోటల్ నుంచి పాదయాత్ర నిర్వహించి ఇంటింటికీ ప్రచారం చేశారు. అంతకుముందు గురువారం రాత్రి ఛావునీ డివిజన్‌లోని మస్జిద్–ఏ–నర్కి వీధి, షా కాలనీ డైనమిక్ మోడల్ స్కూల్, ఆజంపురా డివిజన్‌లోని సీ – క్లాస్ కాలనీలో గ్రూప్ మీటింగ్‌లను నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎంఏ.సలాం షాహీద్, అబ్రార్ పాల్గొన్నారు. **- చాదర్‌ఘాట్, నవంబర్ 3**

సుంకం చెల్లించని మద్యం అమ్మితే చర్యలు

సైదాబాద్, నవంబర్ 3 : సుంకం చెల్లించని మద్యం అమ్మితే చర్యలు తీసుకుంటామని మలక్‌పేట ఎక్సైజ్, ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె. గోపాల్ అన్నారు. ప్రభత్వానికి సుంకం చెల్లించని మద్యం అమ్మకాలు కొనసాగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు, వినియోగదారులు రాష్ట్రానికి చెందిన మద్యంగా గుర్తించడానికి వేర్ ఇట్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. వీటిపై సమాచారం ఉంటే టోల్ నంబర్‌కు తెలియజేయాలని, గంజాయి, మత్తు పదార్థాల సమాచారం తెలిసినచో ఎక్సైజ్, ప్రోహిబిషన్ కార్యాలయానికి, టోల్ ఫ్రీ నం.1800–4252523, మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ 8712659641కు తెలియజేయాలన్నారు.

మలక్‌పేటలో 22 కేసులు నమోదు..

ఎన్నికల నిబంధనలు అమలులోకి వచ్చిన తర్వాత మలక్‌పేట స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు 22 కేసుల్లో 9 మందిని అరెస్ట్‌చేసి, 35 మందిరి బైండోవర్ చేశారు. అదే విధంగా 56 లీటర్ల లిక్కర్, 69 లీటర్ల బీరు, 754 లీటర్ల కల్లు స్వాధీన పర్చుకొని నిందితులపై కేసులను నమోదు చేశామని తెలిపారు. ఎన్నికల పక్రియ ముగిసేంతవరకు క్షేత్రస్థాయిలో దాడులు చేస్తామని, మద్యం విక్రయాలపై నిఘా పెట్టామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

అబిడ్స్, నవంబర్ 3 : డెక్కన్ బ్లాస్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్విన్ సిటీస్ జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. నాంపల్లిలోని మెజెస్టిక్ హోటల్‌లో మేళాకు వివిధ కార్పొరేట్ కంపెనీల హెచ్‌ఆర్‌లు ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరివార్ గ్రూప్ ఆఫ్ రెస్టారెంట్ ఇన్ ఇండియా, కెనడా చైర్మన్ ముష్టాక్ హుస్సేన్, సయ్యద్ రఫిక్ అహ్మద్, డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్ మన్నన్ ఖాన్ ఇంజనీర్ ఆఫర్ లెటర్లు అందజేశారు. తమ సంస్థ ద్వారా మేళాలను నిర్వహించి ఉపాధి కల్పించామన్నారు.

BEFORE HON'BLE DISTRICT CONSUMER COMMISSION R.R. DISTRICT AT : L.B.NAGAR

C.C. No. 278 of 2023

Between:
Sri Manchikanti NIRANJAN ...Complainant

AND

M/s. Bhavithasri Chit Funds, Pvt. Ltd & Ors. ...Opposite Parties.

To,
The Branch Manager,
M/s. BHAVITHASRI CHIT FUNDS, Pvt. Ltd,
H.No. 3-4/1, Near Khajana Jewellers,
Chaitanyapuri, Dilsukhnagar,
Hyderabad-500035.
.... OPPOSITE PARTY No.4

Please take notice that above C.C. No. 278/2022 is posted on **08-12-2023** for your appearance.
Hence you are hereby summoned to appear in the said court either in person or by an Advocate on **08-12-2020** at 10.30 AM., failing which the matter will be decided in your absence as per law.

"By order of the Hon'ble Consumer Forum"

Sd/- K. VENKATA CHARY & K. VIJAYA KUMAR, Advocates,
Flat No. 101, Aditya Mansion Apts,
Kamala Nagar, ECIL Post,
Hyderabad-062. Ph. No.9885000754

నామినేషన్ కేంద్రం వద్ద సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ రోహిత్ రాజ్, ఏసీపీ శ్యాంసుందర్

ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న మహ్మద్ అక్రమ్ అలీఖాన్

తొలిరోజు మలక్‌పేటలో ఒక్క నామినేషన్

మలక్‌పేట, నవంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తొలిరోజు నల్లగొండ చౌరస్తాలోని జీహెచ్‌ఎంసీ డీసీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన మలక్‌పేట నియోజకవర్గ నామినేషన్ కేంద్రంలో తొలిరోజు ఒక్క నామినేషన్ దాఖలైంది. యాకుత్‌పుర ఎస్ఆర్‌టీ కాలనీకి చెందిన సామాజిక సేవకుడు మహ్మద్ అక్రమ్ అలీఖాన్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ సెట్ దాఖలు చేశారు. బీఎస్పీ అభ్యర్థి అలుగోల రమేశ్ నామినేషన్ వేయాల్సి ఉండగా, భారీ ర్యాలీతో కేంద్రం వద్దకు 40 నిమిషాలు ముందుగానే చేరుకున్నప్పటికీ, అడ్వకేట్ సకాలంలో నామినేషన్ పత్రాలు తీసుకోని రాకపోవటంతో వేయలేక పోయారు. మధ్నాహ్నం 3 :10గంటలకు పత్రాలు తీసుకొని రావటంతో, పోలీసులు గేట్‌వద్దనే నిలిపివేశారు. ఆర్ఓ వెంకట ఉపేందర్‌రెడ్డికి ఫోన్‌చేసి అడగ్గా, మూడు గంటలలోపే నామినేషన్ కేంద్రంలోని రావాలని తెలిపారు. తొలిరోజు నలుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులు, బీఎస్పీ అభ్యర్థి నామినేషన్లు వేయనున్నారని ఆర్ఓ తెలిపినప్పటికీ, చివరికి ఒక్కరే నామినేషన్ వేశారు. నలుగురు వ్యక్తులు (పొల్కం శ్రీనివాస్, బొగ్గుల సునీత, ఇందూరి లత, బ్యాగరి అనంతయ్య) నామినేషన్ పత్రాలు తీసుకెళ్లినట్లు ఏఆర్ఓ, సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీ తెలిపారు. నామినేషన్ కేంద్రాన్ని ఎక్స్‌పెండీచర్ ఆబ్జర్వర్ లక్ష్మీకాంత దశప్పా, స్పెషల్ ఆఫీసర్, జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ గీతా రాధిక, సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ రోహిత్ రాజ్, ఏసీపీ శ్యాంసుందర్ సందర్శించారు.

నామినేషన్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు

నామినేషన్ కేంద్రంవద్ద సౌత్‌ఈస్ట్ డీసీపీ ఆధ్వర్యంలో ఏసీపీ శ్యాంసుందర్ భారీ బందోబస్తును ఏర్పాటుచేశారు. నామినేషన్ కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్‌ను విధించిన పోలీసులు, నామినేషన్ సెంటర్ వద్ద నుంచి 100 మీటర్ల వరకు ప్రజలు గానీ, ప్రజాప్రతినిధులుగానీ గుమి గూడకుండా చూశారు. సాయంత్రం మూడుగంటల వరకు మీడియా ప్రతినిధులను కూడా నామినేషన్ కేంద్రం వద్దకు అనుమంతించలేదు.

మాదన్నపేట కూరగాయల మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో రూ.	కూరగాయలు	కిలో రూ.
ఆలుగడ్డ	20	సొరకాయ	10
టమాట	24	క్యాబేజ్	12
వంకాయలు	30	క్యారట్	35
బెండకాయ	20	క్యాలీఫ్లవర్	20
మిర్చి	50	దొండ	16
గోకరకాయ	30	కీర	20
చిక్కుడు	50	దోసకాయ	16
బిన్నీస్	60	క్యాప్సికమ్	35
బీరకాయ	20	బీట్‌రూట్	20
కాకరకాయ	20		

ఈ ధరలు నేటి ఉదయం 9.30గంటల వరకు కూరగాయల మార్కెట్‌లో అమలులో ఉంటాయని అధికారులు తెలిపారు